క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నేత



బాల్కొండ: మెండోరా మండలం దూదిగాం మాజీ సర్పంచ్ పసుల సుజాత భర్త బీఆర్‌ఎస్ నాయకుడు పసుల శ్రీనివాస్ గురువారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకి కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నేతలు సరికెల రాజారెడ్డి, శ్రీను, రాజేందర్ పాల్గొన్నారు.

టై, బెల్టుల వితరణ



డొంకేశ్వర్(ఆర్మూర్): స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని తొండాకూర్ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి టై, బెల్టులను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు వారిని ప్రోత్సహించడానికి ముందుంటానని ఆమె అన్నారు.

వెల్మల్‌వాసికి అవార్డు



నందిపేట్(ఆర్మూర్): వెల్మల్‌కి చెందిన గాదారి లింగంకు ఉత్తమ సామాజిక వేత్తగా అవార్డు అందుకున్నారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ జరిగిన వేడుకలలో ఈ అవార్డును అందుకున్నారు.

మెరిట్ విద్యార్థులకు ..

మాక్లూర్: గత సంవత్సరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కల్లెడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఉమ్మెడ స్రవంతి గురువారం అవార్డులను ప్రదానం చేశారు. స్రవంతి ప్రతి ఏడాది భర్తతో కల్లెడికి వచ్చి గ్రామంలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు తన తండ్రి జ్ఞాపకార్థం అవార్డులు ఇస్తున్నారు. అందులో భాగంగానే గురువారం గత సంవత్సరం మొదటి ర్యాంకర్ విద్యార్థి ఆలకుంట సిద్ధార్ద్, రెండవ ర్యాంకర్ సంజనలకు అవార్డులను అందజేశారు.

స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ



రుద్రూరు: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్ చెక్కులు అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా మెరిట్ స్కాలర్‌షిప్‌ను అందజేస్తున్నటు బ్యాంకు సిబ్బంది తెలిపారు. బ్యాంక్ మేనేజర్ డి.ఈరు, హెచ్‌ఎం సంధ్యారాణి పాల్గొన్నారు

పోతంగల్ మండలంలో..

పోతంగల్(రుద్రూర్): కల్లూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం విద్య జ్యోతి స్కాలర్‌షిప్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులకు చెక్కులను అందజేశారు. కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ ఉమేష్, హెచ్‌ఎం ఎల్.శంకర్ పాల్గొన్నారు.

వేల్పూర్ నూతన ఎస్సైగా నాగ్‌నాథ్



వేల్పూర్: వేల్పూర్ నూతన ఎస్సైగా నియమితులైన నాగ్‌నాథ్ గురువారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై వినయ్‌కుమార్ నవీపేట్‌కు బదిలీ కాగా, బోధన్ రూరల్ నుంచి నాగ్‌నాథ్ బదిలీపై వచ్చారు.

భీమ్‌గల్ ఎస్సైగా మహేశ్



భీమ్‌గల్: నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన మహేశ్ భీమ్‌గల్ ఎస్సైగా గురువారం బాధ్యతలు తీసుకున్నారు. భీమ్‌గల్‌లో పనిచేస్తున్న హరిబాబు నందిపేటకు బదిలీ అయ్యారు.

ఎస్సైకి ఘనంగా వీడ్కోలు

నవీపేట: బదిలీపై వెళ్లిన ఎస్సై యాదగిరి గౌడ్‌ను నాయకులు, సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. శాలువాలు మెమొంటోలతో సన్మానించాక బ్యాండ్ మేళాలతో ఊరేగింపు నిర్వహించారు. నవీపేట ఎస్సైగా విధులు నిర్వహించిన యాదగిరిగౌడ్ మోపాల్‌కు బదిలీ కాగా వేల్పూర్ ఎస్సై నవీపేటకు వస్తున్నారు.



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య



ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి



పోచంపాడ్ వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రంలో.. సీఈ, ఎస్‌ఈ తదితరులు



నవీపేట ఐకేపీ కార్యాలయంలో ..

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



బోధన్ తహసీల్ కార్యాలయంలో .. ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, తహసీల్దార్ విఠల్



నందిపేట పీహెచ్‌సీలో ..

నందిపేట అగ్నిమాపక కేంద్రంలో..



బాల్కొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



ఎడపల్లిలో భరతమాత వేషధారణలో విద్యార్థిని

సాక్షి నెట్‌వర్క్ : బోధన్, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల పరిధిలో స్వాతంత్య్ర దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ఆస్పత్రులు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, వివిధ సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగరేసి జెండా వందనం చేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు గ్రామాలు, పట్టణాల్లో దేశ భక్తి నినాదాలు చేస్తూ జాతీయ జెండాలు పట్టుకుని ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. బాల్కొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, బోధన్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, ఆర్మూర్‌లో చైర్ పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, వేల్పూర్ సొసైటీలో డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్ రెడ్డి తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు.



బోధన్ మున్సిపాలిటీలో.. మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి



ఎడపల్లి తహసీల్‌లో.. తహసీల్దార్ ధన్వాల్

బోధన్ కోర్టులో .. ఏడీజే రవికుమార్



వర్నిలో .. ప్రత్యేక అధికారి రవీందర్



వర్నిలో ర్యాలీ నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులు



పోతంగల్‌లో..



విజయసాయి హైస్కూల్లో.. ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్



దుబాయిలో ట్రెస్టార్ కంపెనీలో స్వాతంత్య్ర వేడుకలను నిర్వహిస్తున్న కంపెనీ ఉద్యోగులు



వేల్పూర్ సొసైటీలో .. డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి



రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో..



కమ్మర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో..



మాక్లూర్ ఎంపీడీవో కార్యాలయంలో.. ప్రత్యేక అధికారి ముత్తెన్న



ఆర్మూర్ పట్టణంలోని సీఎస్‌ఐ బధిరుల పాఠశాలలో పిరమిడ్ ప్రదర్శన చేస్తున్న బధిర విద్యార్థులు



సాలూర సొసైటీలో జెండా వందనం చేస్తున్న సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్



నందిపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



డొంకేశ్వర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...



డొంకేశ్వర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో...



పోతంగల్‌లో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు



జాతీయ జెండాతో చిన్నారి



ఇందూరు మోడల్ స్కూల్‌లో..



వేల్పూర్ హైస్కూలులో నృత్యం చేస్తున్న బాలికలు

‘వీడీసీలో రూ.65 లక్షలు స్వాహా కాలేదు’



మాట్లాడుతున్న వీడీసీ అధ్యక్షుడు బాగారెడ్డి

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ)లో రూ.65 లక్షలు స్వాహా అయ్యాయని పుకార్లు జరగడం శోచనీయమని, వీడీసీకి సంబంధించిన డబ్బులు ఎక్కడా దుర్వినియోగం కాలేదని వీడీసీ అధ్యక్షుడు బాగారెడ్డి, కోశాధికారి కొద్ర వెంకటిలు స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని మహాలక్ష్మి మందిరంలో వీడీసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కమిటీలో 60కి పైగా కులాలున్నాయని, వీడీసీ సభ్యులు రూ.65 లక్షలు దుర్వినియోగం చేసినట్లు సోమవారం జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్ రెడ్డి నిలదీయడంతో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని, వీడీసీకి ప్రధాన కార్యదర్శిగా ఉండి కమిటీ సభ్యులపై డబ్బులు స్వాహా చేశారని అసత్య ఆరోపణలు చేస్తూ ప్రశ్నించడం ఎంతవరకు సబబు అన్నారు. కమిటీ సమావేశాలకు ఏనాడూ హాజరు కాని వ్యక్తి డబ్బులు తిన్నారనడం జవాబుదారీతనం కాదన్నారు. మూడేళ్లలో కమిటీకి వివిధ రూపాలుగా రూ.1.62 లక్షల ఆదాయం సమకూరిందని, ఆలయ నిర్మాణానికి, ప్రారంభానికి, పండుగకు, గ్రామంలోగల వివిధ సంఘాలకు ఇచ్చిన ఖర్చుతో పాటు ఆలయాల మరమ్మతులకు చేసిన ఖర్చులు రూ.1.62 లక్షలు అయ్యాయని, ప్రస్తుతం బ్యాంకులో రూ.82 వేలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. కమిటీలో బాధ్యతాయుతమైన పదవి(ప్రధాన కార్యదర్శి)లో ఉండి తాను తీసుకున్న దుకాణానికి అద్దె చెల్లించకపోవడం దురదృష్టకరం అన్నారు. చేసిన ఆరోపణలను ప్రధాన కార్యదర్శి నిరూపించాలని అన్నారు. ఉపాధ్యక్షుడు రుద్ర సత్యనారాయణ, ప్రతినిధులు పూజారి లింగం, వీరయ్య, దేవిదాస్, ఉద్మీర్ సాయిలు, గుంత గంగాధర్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న తోటి పూర్వ విద్యార్థులు

బాల్కొండ/పెర్కిట్(ఆర్మూర్): ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన గంగామణి(కంచు లావణ్య) వారం రోజుల క్రితం గుండెనొప్పితో మృతి చెందింది. అలాగే భర్త సైతం కరోనా విజృంభన సమయంలో మృతి చెందారు. దీంతో ఆమె పిల్లలు అనాథలయ్యారు. ఆర్మూర్ మండలం ఫతేపూర్‌లో 1995–96లో ఆమెతో పదవ తరగతి చదివిన తోటి విద్యార్థులకు ఈ విషయం తెలిసింది. వారు స్పందించి ఆమె పిల్లలకు రూ.26,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పిల్లలకు అండగా ఉంటమన్నారు. ముప్కాల్ మాజీ ఎంపీపీ జోగు నర్సయ్య, సుర్బిర్యాల్ మాజీ సర్పంచ్ సట్లపల్లి గణేష్, నవీన్ రెడ్డి, ప్రవీణ్, తదితరులున్నారు.

తల్లి జ్ఞాపకార్థం విరాళం

మాక్లూర్: తన తల్లి పాటేవార్ గంగూబాయి జ్ఞాపకార్థం అడవి మామిడిపల్లికి చెందిన రాజు గురువారం స్థానిక ప్రభుత్వ పాఠశాలకు రూ.5 వేల విరాళం అందజేశారు. ఇచ్చిన విరాళాన్ని పాఠశాల అభివృద్ధికి ఉపయోగిస్తానని ప్రధానోపాధ్యాయుడు వెల్లడించారు.

ఒకరికి గాయాలు

ఎడపల్లి(బోధన్): కుర్నాపల్లిలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి తాజా మాజీ సర్పంచ్ భర్త రవీందర్ గౌడ్ పూలమాల వేద్దామని మెట్లు ఎక్కుతుండగా అకస్మాత్తుగా జారి కింద పడ్డారు. ఈ ఘటనలో గాయాలవ్వడంతో గ్రామస్తులు ఆయనను నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

బోధన్ బంద్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న హిందూ సంఘాల నేతలు

బోధన్‌టౌన్(బోధన్): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడులకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 17న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. విద్యాసంస్థలు, వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సహకరించాలని, అదే రోజు సాయంత్రం 6 గంటలకు పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో నేతలు మారోజు సుధాకర్ చారీ, బాలరాజు, మాసిని వినోద్, రామరాజు, లక్ష్మణ్ చౌహాన్, కుషాల్, హరికృష్ణ, పులిసాయిలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నరేందర్

కమ్మర్‌పల్లి: బీఆర్‌ఎస్ కమ్మర్‌పల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా కొంటికంటి నరేందర్ ఎన్నికయ్యా రు. ఇదివరకు గ్రామశాఖ అధ్యక్షుడిగా ఉన్న చింత గణేష్ వ్యక్తిగత కారణాలతో పార్టీకి రా జీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది.

కోటగిరి మార్కెట్ కమిటీలో దళితులకు ప్రాధాన్యం




రుద్రూర్: కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడిన తర్వాత తొలిసారి దళిత నాయకుడికి గుర్తింపు లభించిందని ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కోటగిరిలో గురువారం వారు మాట్లాడారు. బాన్సువాడ సెగ్మెంట్‌లో నాలుగు మార్కెట్ కమిటీలు ఉండగా కోటగిరి ఎస్సీ రిజర్వ్ అయినందున పోతంగల్ మండలం సుంకిని గ్రామానికి చెందిన గాయక్వాడ్ హన్మంతును చైర్మెన్‌గా నియమించినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయని వారు పేర్కొన్నారు. హన్మంతుకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ అగ్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో జెండా జాతర



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జెండా బాలాజీ ఆలయంలో గురువారం సర్వసమాజ్ ప్రజాఐక్య సమితి ఆధ్వర్యంలో ఘనంగా జెండా జాతర నిర్వహించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి జెండా బాలాజీ ఆలయంలో పూజలు చేశారు. సాయంత్రం సర్వసమాజ్ సభ్యులు జెండాను డప్పువాయిద్యాలతో తీసుకెళ్లి ఆర్మూర్ శివారులో అంకాపూర్ గ్రామస్తులకు అందజేశారు. పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	పాగల్ వీఎస్ కాదల్ (తెలుగు) - 02.05 భవనం 4.35, 10.20 సింబ (తెలుగు) - 7.35
స్క్రీన్-2 –	కమిటీ కుర్రోళ్లు - 12.30, 3.45, 07.00, 10.15
స్క్రీన్-3 –	మురారి (తెలుగు) - 11.05, 6.00, 10.00, తుఫాన్(తెలుగు)-3.05
స్క్రీన్-4 –	రాయన్ (తెలుగు) 11.40, 6.35, కల్కి 2898 ఏడీ (తెలుగు) - 2.50, 9.45